పెన్ పవర్
తెలంగాణ రౌండప్
సోమవారం 21 జూలై 2025 పేజీలు 8

## చెన్నూరులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు..
## రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్



హైదరాబాద్ పెన్ పవర్:మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆదివారం (జులై 20) చెన్నూరు మండలం కిష్టంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 246 స్వయం మహిళా సంఘాలకు రూ.25 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పంపిణీ చేశారు. చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు మంత్రి వివేక్.

- మిగతా 4లో...

# అంగరంగ వైభవంగా..
# ఆషాఢమాసం బోనాల సందడి...



### బోనమెత్తిన చిన్నారులు.. సాంప్రదాయంగా అమ్మవారికి నైవేద్యంగా బోనం..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు..
- నియోజక వర్గంలోని నలుమూలల ఘనంగా ఆషాఢ మాసం బోనాలు..
- వాడవాడల్లో కొలువైన అమ్మవారి ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరణ..
- భక్తులు బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు..

-2లో



# హిందువులు నిధుల కోసం యాచించాల్సిన దుస్థితి ఎందుకు?



- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పండుగలకు ప్రత్యేక నిధులు
- హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామన్న బండి సంజయ్
- హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడి

-4లో

## వరంగల్ లో క్రికెట్ స్టేడియం... సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యేలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు
- యంగ్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తావన తెచ్చిన శాసనసభ్యులు
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



-5లో

# అంగరంగ వైభవంగా.. ఆషాఢమాసం బోనాల సందడి...







సూరారం కాలనీలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన వారాల వినోద్ కుమార్..



వచింతల్ భగత్ సింగ్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ రఫీ అమ్మవారిని దర్శించుకున్నారు..






**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 20:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాడవాడలా ఆషాఢ మాసం బోనాల పండుగ అంగరంగవైభవంగా జరుపుకున్నారు.. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి, చీరలు,సారలతో మొక్కులు తీర్చుకున్నారు.. బోనం ఎత్తుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేది, అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సురారం డివిజన్ కట్ట మైసమ్మ ఆలయంలో శివసత్తులు,పోతరాజుల మధ్య బోనాల జాతర ఘనంగా నిర్వహించారు.. మహిళలు ఆ చల్లని తల్లికి భక్తి శ్రద్దలతో బోనాలను సమర్పించి, తమ కుటుంబాన్ని చల్లగా చూడలంటూ తల్లికి తమ మొక్కులు తీర్చుకున్నారు.. జగద్గిగుట్టలో పలు కాలనీలలో ఆషాఢ మాసం బోనాల సందడి నెలకొన్నది.. బోనాల పండుగా పురస్కరించుకొని చింతల్ డివిజన్‌లోని దుర్గయ్య నగర్, దోబీగాట్, భగత్ సింగ్ నగర్, ఎన్ఎల్బి నగర్, పద్మశాలి బస్తీ, శ్రీనివాస్ నగర్, వివేకానంద్ నగర్, వల్లభాయ్ పటేల్ నగర్‌లలో డివిజన్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ నేత మహ్మద్ రఫీ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు.. బోనాల పర్వదిన సందర్భంగా సూరారం కాలనీలో వివిధ బస్తీలో అమ్మవారి గుడిలో వారాల వినోద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది.. వరాల వినోద్ కుమార్‌తో పాటు, రాజ్ కుమార్ మైసయ్య గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






జగద్గిరి గుట్టలో అమ్మవారి నైవేద్యం బోనం..



నీరు ప్రవహించే మార్గాలు ఆక్రమణకు గురై స్తంభించిన చెరువు నీరు..




టోపోషీట్ మ్యాప్..మలిజవానికుంట

# మురికి కూపంగా..! బలిజవాని కుంట..!

- ఒకప్పటి మంచినీటి సరస్సులు, కుంటలు నేడు దుర్గంధం వెదజల్లుతున్న వైనం..
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ ప్రజలు బలిజవాని కుంట పరిశీలన..
- సింహపురి కాలనీకి చెందిన లేక్ఐడి నెం. 2863 చెరువుని అభివృద్ధి చేయండి..
- టోపోషీట్‌లో ఉన్న నాలాను ఆక్రమించి ప్రహరీగోడ నిర్మాణం..
- ఇరిగేషన్ నిబంధనలకు విరుద్ధంగా నాలా ఆక్రమణలతో చెరువులో స్తంభించిన నీరు..
- నీరు బయటకు వెళ్ళే మార్గం లేక.. మురికి కూపంగా తయారైన బలిజవానికుంట..
- సమస్యకు కారణమైన ఇరిగేషన్ నాలాని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్..

## కలుషితం అవుతున్న భూగర్భజలాలు..




చెరువుల పరిరక్షణకు నీటిపారుదల శాఖ ప్రత్యేక విభాగం ఉన్నప్పటికీ..! చెరువులు, నాలాలు కబ్జాలకు గురికావడంతో పాటు, పంటపొలాలు వెంచర్‌లుగా మారడంతో, తూములను కూడా కాంక్రీటుతో మూసేయడం మరింత ప్రమాదకరంగా తయారయ్యాయి.. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపిన ఇరిగేషన్ శాఖ, నీరు విడుదల కాకుండా, తూములను మూసేయడానికి ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేసినట్లు, గతంలో బౌరంపేట్ పెద్ద చెరువు తూము మూసివేతపై సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.. పంటపొలాలు తలేనందున తూములు కాంక్రీటుతో, ప్రభుత్వ ఆదేశానుసారం మూసేసినట్లు పేర్కొన్నారు.. అధికారుల అనాలోచిత నిర్ణయాలకు బౌరంపేట్ ల్యాండ్‌మార్క్-2 వెంచర్ ఆక్రమణలో తూముకాలువ, కట్టుకాలువ(సర్‌ప్లస్) నేటికి కబ్జాలోనే ఉంది.. గతంలో కలెక్టర్ అమోయ్ కుమార్ ఆదేశాలతో రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వేలో, కట్టుకాలువపై 12 విల్లాలు ఉన్నాయని గుర్తించిన అధికారులు నేటికీ చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఓ బీఆర్ఎస్ నేత సిఫార్సులతో చర్యలు తీసుకోలేదని ఆరోపణలు.. సంబంధిత బీఆర్ఎస్ నేతకు బిల్డర్ 3 విల్లాలు బహుమతిగా ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఎంతైనా పారితోషికం పుచ్చుకున్న బీఆర్ఎస్ నాయకుడు అండగా ఉండటంలో తప్పలేదేమో కానీ..! అధికారుల చర్యలు లేకపోవడం వలన ప్రజలకు ముప్పు తప్పదని విమర్శలు వస్తున్నాయి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 20:**

దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ గ్రామం సింహపురి కాలనీలోని 01-80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బలిజవానికుంట లేక్ఐడి నెం.:2863 చెరువులో వర్షపునీరు, మురికి నీరు కలవడంతో దుర్గంధం వెదజల్లుతూ, మురికి కూపంగా మారిందని స్థానికులతో కలిసి ఆకుల సతీష్ మీడియాతో మాట్లాడారు.. బలిజవానికుంట నుండి రాంజీ కుంటకు తోపోషీట్లో స్పష్టంగా కనిపిస్తున్న నాలను(గొలుసుకట్టు కాలువను పూడ్చి కొందరు కాంపౌండ్ వాల్ నిర్మించడం ద్వారా, బయటకు నీరు వెళ్ళకపోవడంతో దుర్వాసనలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.. నాలాల ఆక్రమణలు ఒకవైపు, చెరువుల్లో కొన్నిచోట్ల డ్రైనేజీలను విడుదల చేసి, భూగర్భ జలాలు కలుషితం చేస్తున్నారని.. దీంతో చెరువు వద్ద రోడ్లు డ్రైనేజ్ లైన్ సమస్యలతో, గత నాలుగు సంవత్సరాలుగా కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంపై ఆదివారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సింహపురి కాలనీ ప్రజలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. సమస్యకు ప్రధాన కారణమైన ఇరిగేషన్ నాలాని తక్షణమే పునరుద్ధరించాలని, సర్వే నెంబర్ 450లో ప్రభుత్వ భూమి 03-20 ఎకరాల్లో చెరువు విస్తీర్ణం పోగా..! మిగతా ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి గుర్తించాలని డిమాండ్ చేశారు.. చెరువు ఎఫ్‌టిఎల్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని మిగిలిన ప్రభుత్వ స్థలంలో పార్క్ అభివృద్ధి చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.. చెరువులో మురికి నీరు కలవకుండా డైవర్షన్ చేసి నాలాలో కలపడం వల్ల భూగర్భ జలాలు కలుషితం కాకపోవడమే కాకుండా దోమల సమస్యను కూడా, పరిష్కరించవచ్చని, మిగిలిన రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, మల్కాజిగిరి ఆర్డిఓ, ఇరిగేషన్ డి ఈ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన అధికారులు మంగళవారం(రేపు) పూర్తిస్థాయిలో పరిశీలించి, సర్వే నిర్వహించి నాలాల పునరుద్ధరించి, చెరువు అభివృద్ధి, మురుగు నీరు డైవర్షన్ డ్రైనేజీ లైన్ రోడ్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని సతీష్ తెలిపారు.. . ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు నాలుగు సంవత్సరాల నుంచి ప్రజల సమస్యను విన్నవించిన పరిష్కరించలేదని, ఇప్పుడు పరిష్కరించకుంటే అధికారుల కార్యాలయాలు కాలనీ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు,అశోక్ రెడ్డి, రామ్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, రవీంద్ర, శేషు శ్రీహరి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





సింహపురి కాలనీ వాసులతో చెరువును పరిశీలిస్తున్న ఆకుల సతీష్..

# బోనమెత్తిన సీతక్క







**ఎల్బీనగర్ పెన్ పవర్ జూలై 20:** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో ఆదివారం శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు మంత్రి సీతక్క ఉత్సవాలకు హాజరయ్యారు. అనంతరం చిలుక మధుసూదన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు మంత్రి సీతక్క హాజరై వారి కుటుంబసభ్యులతో భోజనం చేయడం చేశారు. చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు

మంత్రి సీతక్కను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, దేవాలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, పద్మారెడ్డి, వీరేశం, కృష్ణారెడ్డి, యుగేందర్ రెడ్డి, బాలాజీనాథ్, కరుణాకర్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హిందువులు నిధుల కోసం యాచించాల్సిన దుస్థితి ఎందుకు?

**హైదరాబాద్ పెన్ పవర్:** హిందువులు పన్నులు, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లిస్తూ, ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఆలయాలు మరియు బోనాలు వంటి పండుగల కోసం నిధుల కోసం ప్రతి సంవత్సరం యాచించాల్సిన దుస్థితి ఎందుకని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, హిందూ పండుగలు మరియు ఆలయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి, హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో భాగ్యలక్ష్మి ఆలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బండి సంజయ్, గతంలో భయోత్పాతం మరియు జిహాదీ గ్యాంగ్‌ల కారణంగా ఓల్డ్ సిటీ నుంచి వలస వెళ్లిన హిందువులు ఇప్పుడు భయం లేకుండా తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "ఓల్డ్ సిటీ అందరిదీ, అందరికీ రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు. భాగ్యలక్ష్మి ఆలయం హిందూ పునరుజ్జీవనానికి చిహ్నంగా నిలిచిందని, ఇప్పుడు ఆ ప్రాంతంలో సానుకూల మార్పు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## చెన్నూరులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు..
## రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని చెప్పి విస్మరించిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ కోటీశ్వరుడు అయ్యారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్లు వృథా చేశారని.. కాంట్రాక్టర్లు ధనవంతులు అయ్యారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు మంత్రి వివేక్. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో గ్రామాల్లో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్లు వేయించడం జరిగిందని చెప్పారు. చెన్నూరు నుంచి కొత్తగా 5 బస్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బస్ డిపో కోసం ఇప్పటికే రవాణా శాఖ మంత్రి కి చెప్పడం జరిగిందని అన్నారు. సోమనపల్లి గ్రామంలో నూతనంగా 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం కోసం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు18 నెలల్లో సుమారు 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందని

గుర్తుచేశారు. రేషన్ కార్డు ఉన్న వారికి అందరికీ సన్న బియ్యం ఇస్తున్నామని.. సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో సుమారు 8,000 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఇక ఎండాకాలంలో 200 బోర్లు వేసి నీటి ఎద్దడి లేకుండా చేసినట్లు గుర్తు చేశారు మంత్రి వివేక్.

# రేవంత్ కామెంట్స్ లో అర్థమదేనా? పదేళ్లు తనను ఎవరు కదల్చరన్న నమ్మకమేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకంగా కలకలం రేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ పదేళ్ల వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా తానే పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పడంపై కాంగ్రెస్ లో విభిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అయితే కొందరు బయటపడుతుండగా, మరికొందరు మాత్రం లోలోపల ఈ వ్యాఖ్యలపై మండిపడుతున్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి ఎవరు అన్నది నిర్ణయించాల్సింది హైకమాండ్ మాత్రమే. హైకమాండ్ నిర్ణయం మేరకే ఎమ్మెల్యేలు ఎన్నికలు జరిగిన తర్వాత శాసనసభ పక్ష నేతగా ఎన్నుకుంటారు. కాని అందుకు విరుద్ధంగా మాట్లాడటం కొందరు తప్పుపడుతుండగా, ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకు మాట్లాడటంలో తప్పేమిటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

**పదేళ్ల పాటు తానే సీఎం అంటూ...**

అయితే తాను మాత్రం పదేళ్ల కాలం పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ రేవంత్ రెడ్డి చెప్పడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. సీనియర్ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బయటపడింది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రమే కావచ్చు. రాజగోపాల్ రెడ్డి అంటే ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. నిజానికి రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ మంత్రులు కొందరు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడి చివరకు అధిష్టానం నిర్ణయంతో మంత్రులుగా మారారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కొందరయితే... సామాజికవర్గం కోణంలోనూ మరికొందరు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి పదవి అదృష్టం కొద్దీ వరిస్తుంది. అంతే తప్ప అది శాశ్వతం అని భావించకూడదని సీనియర్ నేతలు కూడా చెబుతున్నారు.

**సీఎంలను మార్చే సంప్రదాయం...**

గతంలో ఇలా తామే ముఖ్యమంత్రి అనుకున్న వారు సయితం కనీసం మంత్రి పదవిని కూడా దక్కించుకోలేకపోయారన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తనపై తనకున్న విశ్వాసంతో ఆ మాట అని ఉండవచ్చు. ఇటీవల కాలంలో రాహుల్ జమానాలో ముఖ్యమంత్రులను అంతతేలిగ్గా మార్చే సంప్రదాయానికి కాంగ్రెస్ తెరదించింది. గతంలో మాదిరిగా సీఎంలను వెంట వెంటనే మార్చే సంస్కృతి లేదు. కర్ణాటకలో సిద్ధరామయ్యను చూసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. డీకే శివకుమార్ వంటి బలమైన నేత పోటీపడినా చివరకు సిద్ధరామయ్యనే కర్ణాటక సీఎంగా మరోసారి కొనసాగించడాన్ని రేవంత్ సన్నిహితులు గుర్తు చేస్తున్నారు.

**బీసీలు అధికంగా ఉన్నా...**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. ఇటీవల కాలంలో బీసీ ముఖ్యమంత్రి అంటూ నినాదం ఎక్కువయింది. గత ఎన్నికల్లోనే బీజేపీ బీసీ సీఎం నినాదాన్ని అందుకుంది. అయితే తెలంగాణలో రెడ్ల సామాజికవర్గం పెత్తనంతో పాటు పార్టీని గెలిపించే సత్తాతో పాటు అధికారాన్ని తెచ్చిపెట్టే వర్గంగా ముద్రపడింది. అందుకే రేవంత్ రెడ్డి తరుపున నేతలు ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని? ప్రత్యర్థులను బలంగా ఎదుర్కొనడంలోనూ, వారికి ధీటుగా కౌంటర్లు ఇవ్వడంలో ముందుండే రేవంత్ నాయకత్వం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందంటున్నారు. అదే సమయంలో అంత మాత్రాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునే ప్రయత్నం చేయడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహా రాజకీయాలు చేయాలని రేవంత్ ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారని కూడా మరికొందరు అంటున్నారు. మొత్తం మీద రేవంత్ తాజా వ్యాఖ్యలను పార్టీలో కొందరు నేతలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

# భూ వివాదాలే హత్యలకు దారితీస్తున్నాయా? కాల్పుల కేసులు పెరుగుతున్నాయిగా




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో వరస హత్యలు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు భూముల ధరలు భారీగా పెరగడంతో హత్యలు జరుగుతున్నాయని అర్థమవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న రాజకీయ నేతలతో పాటు భూములను ఆక్రమించుకున్న వారితో పాటు ఆస్తి వివాదాలు, భూ తగాదాలు కూడా అనేక హత్యలకు కారణమవుతున్నాయి. గతంలో ఈ పరిస్థితులు లేవని ఒక్కసారిగా భూముల ధరలు పెరగడంతో పాటు దానిని సొంతం చేసుకోవడానికి ప్రత్యర్థిని లేపేసేందుకు పక్కా ప్లాన్ వేస్తున్నారు. కోట్ల రూపాయల భూములు చేజారిపోతుండటంతో హత్యలకు దారి తీస్తున్నాయని పోలీసు ఉన్నతాధికారులు కూడా చెబుతున్నారు. పక్కాగా రెక్కీ నిర్వహించి స్కెచ్ వేసి మరీ కాల్పులు జరిపి తమను భూముల విషయంలో ఇబ్బందులు పెడుతున్న వారిని లేపేస్తున్నారు.

**చందురాథోడ్ కాల్పుల కేసు కూడా...**

మలక్ పేట్ కాల్పుల కేసును తీసుకుంటే...ఇక్కడ జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా భూ వివాదాలే కారణమని చెబుతున్నారు. శాలివాహన నగర్ లోని పార్కులో వాకింగ్ చేస్తుండగా దుండగులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. చందూరాథోడ్ అక్కడికక్కడే మరణించారు. మొత్తం ఎనిమిది రౌండ్లు కాల్పులు జరిపారు. అందులో ఐదు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చంపాలన్న స్కెచ్ వేసి మరీ దుండగులు కాల్పులు జరిపారు. అయితే భూ వివాదాలు ప్రధాన కారణంగా గుర్తించారు. చందు రాథోడ్ ఒక స్థలంలో సీపీఎం నేతగా పేదల చేత గుడెసెలు వేయించి తమ ఆస్తిని కాజేసే ప్రయత్నం చేశారన్న కోణంలో ఈ హత్య చేసి ఉంటారని పోలీసులు విచారణలో ప్రాథమికంగా తేలింది. చందు రాథోడ్ హత్య కేసులో మొత్తం ఐదుగురు నిందితులు పాల్గొన్నారు. వీరంతా రెండు రోజుల పాటు రెక్కీ నిర్వహించి మరీ ఆయనను పాయింట్ బ్లాక్ రేంజ్ లో కాల్పులు జరిపి హత్య చేశారు.

**అనిల్ హత్య కూడా...**


ఇక మెదక్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నేత అనిల్ హత్య కేసులో కూడా భూవివాదాలు కారణమని అంటున్నారు. అనిల్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం మొదలెట్టాడు. అనతి కాలంలోనే రియల్ వ్యాపారం చేశారు. సెటిల్ మెంట్లు చేస్తూ ఇటీవల అనిల్ భద్రత కోసం కొందరు బౌన్సర్లను కూడా నియమించుకున్నారు. లిటిగేషన్ ఉన్న భూములను సెటిల్ చేయడంతో పాటు భూవివాదంలో ఎక్కువ సొమ్ములు డిమాండ్ చేయడం కూడా అనిల్ హత్యకు కారణమని చెబుతున్నారు. ఏపీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి మనవడితో తలెత్తిన భూ వివాదాలే అనిల్ హత్యకు దారితీశాయన్నది పోలీసుల విచారణలో తేలింది.అ యితే ఇంకా పూర్తి సమాచారం అందాల్సి ఉంది. అనిల్ కోట్ల రూపాయలు డిమాండ్ చేయడంతో సుపారీ ఇచ్చి మరీ కొందరిని నియమించి అనిల్ ను హైదరాబాద్ నుంచి మెదక్ వెళుతుండగా కాల్చిచంపారు. ఇలా తెలంగాణలో భూమి ధరలు పెరుగడం హత్యలకు దారితీస్తున్నాయని, సెటిల్ మెంట్లు చేసేవారితో పాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా జాగ్రత్తగా ఉండాలన్న హెచ్చరికలు ఈ హత్యలు చెబుతున్నాయి

## వరంగల్ లో క్రికెట్ స్టేడియం... సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ జిల్లాలో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు.అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 40 ఏళ్లకే రిటైర్ అయితే మంచిదా? ..మనీ విటమిన్ పుస్తకం ఏం చెబుతోంది..

హైదరాబాద్ పెన్ పవర్:సాధారణంగా రిటైర్‌మెంట్ అంటే 60 ఏండ్లు. కానీ, 'మనీ విటమిన్' పుస్తక రచయిత 40ఏండ్లకే రిటైర్మెంట్ తీసుకున్నాడు. తానే కాదు.. మిగతావాళ్లకు కూడా రిటైర్మెంట్ ఏజ్ అంతే ఉండేలా ప్లాన్ చేసుకోవాలని చెబుతాడు. దానికి కారణాలు, రెమెడీలు కూడా అందిస్తాడు రచయిత. ఈ రోజుల్లో డబ్బు లేకపోతే సమస్య. కానీ, డబ్బును ఎలా సంపాదించాలి? ఎలా సంరక్షించాలి? ఎలా పెట్టుబడి పెట్టాలి? అనే విషయాలపై సరైన దిశానిర్దేశం లేకపోతే, కావాల్సినంత డబ్బు సంపాదిస్తున్నా అంతకంటే పెద్ద సమస్యగా మారుతుంది. అందుకే, మనీకి కూడా ఒక "విటమిన్" అవసరం. అదే పేరు మీద వచ్చిన పుస్తకం 'మనీ విటమిన్'. ఆర్థికంగా ఎదగాలనుకునే ప్రతి ఒక్కరికీ ఒక బేసిక్ కోర్స్ లాంటిది ఈ పుస్తకం.
రచయిత "శ్రీనివాస్ చీకటి" ఈ పుస్తకంలో డబ్బు గురించి మాట్లాడలేదు. "డబ్బును చూడటానికి సరికొత్త కళ్లజోడు" అందించారు. ప్రతి మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే డైలీ మనీ డైలమాలను సులువైన వాడుక భాషలో అర్థవంతంగా వివరించారు.ఈ పుస్తకంలోని ప్రతీ అధ్యాయం ఓ జీవితం నేర్పిన పాఠంలా ఉంటుంది. అనేక ఫైనాన్షియల్ థీమ్స్‌ను సింపుల్‌గా




డికోడ్ చేశారు. ఫలితంగా "మనీ విటమిన్"ను ప్రేరణాత్మక వాహకంగా మార్చేశారు. ఈ పుస్తకం చదవడమంటే.. డబ్బు సంపాదన మాత్రమే కాదు.. ధనవంతుల మైండ్‌సెట్ అలవర్చు కోవడమే.. అని చెప్పొచ్చు.

భారతదేశంలోని కొన్ని సంపన్న వర్గాల ఆర్థిక సంస్కృతిపై విలక్షణమైన రీతిలో విశ్లేషణ చేశారు. మార్వాడీలు, గుజరాతీలు, ఆర్యవైశ్యులు వంటి వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించిన ప్రత్యేక వర్గాల ఆర్థిక నైపుణ్యాలపై ఇచ్చిన వాస్తవ ఉదాహరణలు..


పాఠకులలో ఆర్థిక ఆలోచన శైలిని ప్రభావితం చేస్తాయి. ఒక గ్రామంలో చిన్నగా మొదలైన షాపు ఎలా బ్రాండ్ అవుతుందో... ఒక చిన్న పెట్టుబడి ఎలా వ్యాపార సామ్రాజ్యంగా విస్తరిస్తుందో.. ప్రాక్టికల్‌గా విశ్లేషించారు రచయిత.
ఈ పుస్తకంలో రచయిత తన స్వీయ అనుభవాల నుంచి గ్రహించిన జీవిత పాఠాలను వివరించారు. ఉద్యోగం చేసిన సమయంలో తాను చేసిన పొరపాట్లు.. సంకుచితంగా చేసిన ఆలోచనలను విశ్లేషించారు. ఫలితంగా ఆర్థిక జ్ఞానోదయం పొంది.. 40 ఏళ్లకే రిటైరయ్యే స్థాయికి ఎలా చేరుకున్నారన్న విషయాలు ప్రధానంగా యువతీ యువకులను ఆలోచింపజేస్తాయి. మధ్య వయస్కులను కూడా ఆత్మ విమర్శ చేసుకునేందుకు ప్రేరేపిస్తాయి.ఎంత సంపాదించినా సరే.. తమ డబ్బును సక్రమంగా నిర్వహించేందుకు ప్రాథమిక విజ్ఞానాన్ని అందిస్తుంది 'మనీ విటమిన్'. ఇది చదివాక మీరు స్మార్ట్‌గా ఆలోచించడం ప్రారంభిస్తారు. అందుకే ఇది పుస్తకం కాదు.. ఓ ఆర్థిక మార్గదర్శి.
సప్తగిరి

# ఆధ్యాత్మికం: సహజ స్వభావం... శత్రువుల కష్టాలను ఆనందిస్తే ఏమవుతుందో తెలుసా..

> ధనధాన్యపుత్రబాంధవ
> జనలాభంబులును తలప సరిగావు
> సుఖంబున దాను దనరి శత్రువులు ఘనతర
> దుఃఖములనుండ గని యలరుటకున్

( ఆంధ్ర మహాభారతము, అరణ్యపర్వం. పంచమాశ్వాసము 348 వ పద్యం)

హైదరాబాద్ పెన్ పవర్:తనకు ధనం ఉండవచ్చు. ధాన్యాలు ఉండవచ్చు. బంధువులు తనతో సహకరించవచ్చు. ఇది గొప్ప సంతోష యోగం కాదు. తాను సౌఖ్యాలతో విలసిల్లుతున్నప్పుడు తన విరోధులు విపరీతంగా కష్టాలు అనుభవిస్తుండగా చూడటమే నిజమైన సంతోషయోగం. తనకు కలిగే మేలు కంటే శత్రువులకు కలిగే కీడు మాత్రమే అచ్చమైన ఆనందాన్ని కలిగిస్తుంది.. అంటూ కర్ణుడు.. దుర్యోధనుడికి దుర్బోధ చేయటం ప్రారంభించాడు.
**ఇంకా...**
కౌరవులకు అధినేతవైన ఓ దుర్యోధన సార్వభౌమా! సుకుమార సుందరమైన జిలుగు పట్టువస్త్రాలు కాక, ముదురు నారచీరలు ధరించి భయంకరమైన అడవిలో నివసిస్తూ, కందమూలఫలాలు తింటూ, నికృష్ట జీవితాన్ని గడుపుతున్నాడు అర్జునుడు. ఇక మనమా, దేదీప్యమానంగా వెలుగొందే భోగభాగ్యాలను అనుభవిస్తున్నాం. మనం ఇప్పుడు అర్జునుడి దైన్యాన్ని కనులారా చూడటం కంటె మన జీవితాలకు ఇంకొక ధన్యత్వం కలుగుతుందా... అంటూ తన దురాలోచనలను కొనసాగించాడు కర్ణుడు.



తాము బాగున్నప్పటికీ, తమ శత్రువు కష్టాలు పడుతూ, నాశనం అయిపోవాలని కోరుకుంటారు దురాలోచన కలిగినవారు. ధర్మరాజుతో కపట ద్యూతం ఆడి, వారిని అడవులపాలు చేసినప్పటికీ, ఇంకా ద్వేషం తగ్గని దుర్యోధనుడు.. వారు ద్వైతవనంలో ఉన్నారని తెలుసుకొని, ఏ విధంగానైనా వారిని అవమానించాలనుకున్నాడు. అందుకు కర్ణుడి దుష్ట సలహా తోడయ్యింది.
గోవులను సంరక్షించేందుకు ద్వైతవనానికి వెళ్లడానికి ధృతరాష్ట్రుడి అనుమతి తీసుకుని, మందీమార్బలంతో ద్వైతవనానికి చేరుకున్నాడు. అక్కడ ఒక సరోవరం సమీపంలో కుటీరం నిర్మించమని సేవకులకు చెప్పాడు. అది చిత్రసేనుడనే గంధర్వుడు నివసించే ప్రాంతం. దుర్యోధనుడు అహంకారంతో చిత్రసేనుడితో యుద్ధానికి తలపడ్డాడు. వారి చేతిలో భంగపడ్డాడు. ఘోష యాత్ర సమయంలో... దుర్యోధనాదులంతా వారి వారి భార్యలతో గంధర్వుల చేతికి చిక్కినట్లు

కౌరవ సైన్యం ద్వారా తెలుసుకున్నాడు ధర్మరాజు. వారిని రక్షించమని శరణు వేడారు . అది విన్న ధర్మరాజు తక్షణమే వెళ్లి వారిని విడిపించి రమ్మని భీమునితో పలికాడు. అందుకు భీముడు, 'అన్నయ్యా! వారు పుట్టినది మొదలు మనకు ఎంతో కీడు తలపెట్టారు. వారు హాని చేయని రోజు ఒక్కటి కూడా లేదు.
అటువంటివారికి సహాయం చేయడం వలన మనకు నష్టమే కదా' అన్నాడు. అందుకు ధర్మరాజు, 'భీమా! శరణాగతులను రక్షించడం రాజ ధర్మం. నువ్వు ఎంతో బలం కలిగినవాడివి. నీ ఎదుట ఎవ్వరూ నిలబడలేరు. అందువల్ల నువ్వు... అర్జున, నకుల, సహదేవులను వెంట పెట్టుకుని వెళ్లి, మన దాయాదులైన దుర్యోధనాదులను విడిపించి రా' అని పలికాడు. అన్నగారి మాటలకు మారుమాటాడకుండా.. భీముడు... తన ముగ్గురు తమ్ములతో కలిసి వెళ్లి, కౌరవులను విడిపించి హస్తినకు పంపాడు.

పాండవుల నాశనం చూడాలనే దుర్బుద్ధితో వచ్చిన కౌరవులను... చివరకు ఆ పాండవులే రక్షించారు.
అనగనగా ఒక మహర్షి ఉండేవాడు. ఆయన రోజూ ఒక నదిలో స్నానం చేసి ఒడ్డున కూర్చుని సూర్యునికి నమస్కరించేవాడు. . ఒకరోజున ఆయన చేతిలోకి నీటిని తీసుకుని నమస్కరిస్తూ ఉండగా నీటిలో ఒక తేలు కనపడింది. ఆయన తేలును రక్షించాలని చేతిలోకి తీసుకున్నాడు. ఆ తేలు ఆయనను గట్టిగా కుట్టి బాధించింది. ఆ మహర్షి తేలును దూరంగా వదిలేశాడు. మళ్లీ చేతిలోకి తీసుకున్నాడు. మళ్లీ ఇలాగే జరిగింది. ఈ విధంగా చాలాసార్లు జరగటం చూసిన ఒక బాలుడు మహర్షి దగ్గరకు వచ్చి, 'స్వామీ! అది ప్రతిసారి మిమ్మల్ని కుడుతుంటే మీరు దానిని ఎందుకు రక్షించాలని చూస్తున్నారు' అని ప్రశ్నించాడు. అందుకు ఆ మహర్షి నవ్వుతూ, 'చూడు నాయనా! కుట్టడం తేలు లక్షణం, ప్రాణులను రక్షించడం సాధువు లక్షణం. అది దాని స్వభావం. ఇది నా స్వభావం. మన స్వభావాన్ని మనం విడిచిపెట్టకూడదు' అని చిరునవ్వుతో సమాధానమిచ్చాడు. ఆ మాటలు విని ఆ బాలుడు అక్కడ నుండి వెళ్లిపోయాడు.
'తేలు %-% మహర్షి' కథలో %-% తేలుకి కుట్టడం, మహర్షికి రక్షించడం అలవాటు. కౌరవులకు అన్యాయాలు చేయడం, ధర్మరాజుకి ధర్మబద్ధంగా ఉండడం అలవాటు. ఎవ్వరూ వారి స్వభావాన్ని విడిచిపెట్టలేరని పెద్దలు చెబుతారు. పుట్టుకతో వచ్చిన బుద్ధులు, పుడకలతోనే పోతాయనే సామెత తెలిసిందే.

# సహజీవనం.. అసహనం.. మర్డర్.. ఇదీ పోలీస్ అధికారిణి మర్డర్ స్టోరీ

హైదరాబాద్ పెన్ పవర్:ప్రేమ లేదు.. దోమ లేదు.. అంతా ట్రాష్. అవసరం తీరిపోయిన తర్వాత హత్యలకు దారి తీస్తున్నాయి. అనేక చోట్ల హత్యలకు, ఆత్మహత్యలకు కారణమవుతున్నాయి. ప్రేమతో దగ్గరయిన తర్వాత ఒకరికొకరు సహజీవనం చేస్తూ చివరకు విసుగు పుట్టిన తర్వాత హత్య చేయడం పరిపాటిగా మారింది. ఇందుకు పోలీసులు కూడా అతీతులు కారు. పోలీసులు అని హత్యలకు వెనకాడే పరిస్థితులు ఇప్పుడు లేవు. క్షణికావేశంలోనో, ప్లాన్ ప్రకారమో మర్డర్ లు జరిగిపోతూనే ఉన్నాయి. తాజాగా ఒక మహిళ ఎస్.ఐని ఆమె ప్రియుడు కానిస్టేబుల్ హత్య చేసిన ఘటన గుజరాత్ లో జరిగింది.




**గుజరాత్ లోని కచ్ జిల్లాలో...**

గుజరాత్ లోని కచ్ జిల్లాలో జరిగిన ఈఘటన కలకలం రేపింది. తనతో సహజీవనం చేస్తున్నమహిళ ఏఎస్ఐను సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ చంపేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఏఎస్ఐగా పనిచేస్తున్న మహిళ అధికారిణితో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ దిలీప్ డాంగ్చియా ప్రేమలోపడ్డారు. ఇద్దరూ ఒకరినొకరు సహజీవనం చేస్తున్నారు మహిళ ఏఎస్ఐ సతుభాయ్ జాదవ్, దిలీప్ డాంగ్చియా ప్రేమాయణం కొద్దికాలం బాగానే సాగింది. అయితే ఒకరు ఏఎస్ఐ, మరొకరు కానిస్టేబుల్ కావడంతో ఇగోలు తట్టిలేపినట్లున్నాయి.

**నాలుగేళ్ల నుంచి...**

ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో కచ్ లోని అంజార్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పనిచేస్తున్నఅరుణాబెన్ సతుభాయ్ జాదవ్ తో ఆమె ప్రియుడు దిలీప్ డాంగ్చియాకు మధ్య గొడవలు జరిగాయి. చినికి చినికి పెద్దదిగా మారింది. అయితే అరుణాబెన్ సతుభాయ్ జాదవ్ దిలీప్ డాంగ్చియా తల్లి గురించి చెడుగా మాట్లాడిందని కోపంతో అరుణాబెన్ సతుభాయ్ జాదవ్ ను దిలీప్ డాంగ్చియా హత్య చేశాడు. దీంతో మహిళ ఎస్ఐని కోపంతో దిలీప్ డాగ్చియా గొంతు నులిమి చంపేశాడు. హత్య చేసిన అనంతరం అతను అంజార్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం ప్రేమగా మారింది. 2021 నుంచి వీరు కలసి జీవిస్తున్నారు. చివరకు హత్య చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్?లో దివ్యాంగురాలిపై అఘాయిత్యం.. నాన్నకు చెబుదాం అని చెల్లెలు అంటే భయంతో అక్క ఆత్మహత్య

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దివ్యాంగురాలు అని కూడా చూడకుండా అఘాయిత్యానికి పాల్పడ్డాడు ఓ దుండగుడు. ఆ అమ్మాయి నిరాకరించడంతో గొంతు కోసి ఉన్మాదాన్ని బయటపెట్టాడు దుర్మార్గుడు. చివరికి అవమానాన్ని భరించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది ఆ అమాయకురాలు. ఈ ఘటన మీర్ పేట లో జరిగింది. మీర్ పేటలో 20 రోజుల క్రితం దివ్యాంగురాలిపై అత్యాచారానికి ప్రయత్నించి.. బ్లేడుతో గొంతు కోసిన ఘటన గురించి తెలిసిందే. అయితే బాధితురాలు కొన్నాళ్లు చికిత్స పొందిన తర్వాత సూసైడ్ చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఆమె చెల్లెలు పోలీసులకు వివరాలు వెల్లడించింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా కు చెందిన ఏడుకొండలు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చాడు. అల్మాస్గూడలో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ఏడుకొండలుకు ఇద్దరు కుమార్తులు, ఒక కొడుకు ఉండగా.. కుమార్తెలు ఇద్దరూ దివ్యాంగులు. ఏడుకొండలు ఇంటి



ఎదురుగా శిరీష అనే మహిళ కుటుంబంతో ఉంటోంది. ఆమె మరిది శ్రీకాంత్.. ఏడుకొండలు పెద్ద కుమార్తె తో తరచుగా మాట్లాడుతూ పరిచయం పెంచుకున్నాడు. ఒక రోజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన అక్కను అత్యాచారం చేశాడని చెల్లెలు భువనేశ్వరి పోలీసులకు తెలిపింది. ఆ సమయంలో చెల్లెలు బయటి నుంచి ఇంట్లోకి రావడంతో బాత్రూంలో దాక్కున్నాడని.. ఈ విషయం ఎవరికైనా చెప్తే మీ తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడని చెప్పింది. 20 రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో శ్రీకాంత్ బ్లేడుతో కోయటంతో ఏడుకొండలు పెద్దకూతురు తీవ్రంగా గాయపడింది. దీంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని తండ్రితో చెబుదామని చెల్లెలు బాధితురాలైన తన అక్కతో చెప్పింది. దీంతో భయం, మనస్తాపంతో రూమ్ లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకుంది బాధితురాలు. తన అక్క ఆత్మహత్యకు గల కారణాన్ని చెల్లెలు సైగల ద్వారా పోలీసులకు చెప్పింది. ఆస్పత్రి నుంచి కోలుకున్న తర్వాత నిందితుడు శ్రీకాంత్ తనపై ఏ విధంగా ప్రవర్తించాడో బాధితురాలు ఫోటోల ద్వారా తనకు చెప్పినట్లు చెల్లెలు తెలిపింది. పూర్తి వివరాలు తీసుకున్న మీర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దంచి కొట్టిన వాన



హైదరాబాద్ పెన్ పవర్:కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం వర్షం దంచి కొట్టింది. కరీంనగర్ సిటీలో గంటకు పైగా కుండపోతగా వాన కురిసింది. దీంతో డ్రైనేజీల్లో నీళ్లు నిండి రోడ్లపై నుంచి వెళ్లాయి. ముకరంపుర, సెయింట్ జాన్స్ స్కూల్, రాంనగర్, కలెక్టరేట్, కారా?నగడ్డ, సుభాష్? నగర్ తదితర ఏరియాల్లో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. డ్రైనేజీల్లోకి నీరు చేరగా అందులోంచి ప్లాస్టిక్ వస్తువులు, చెత్తాచెదారం రోడ్డుపై చేరింది. కేశవపట్నం బస్టాండ్ ఏరియాలో వర్షం నీరు నిల్వడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేశవపట్నం, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట,గంగాధర తదితర ఏరియాల్లో సైతం వర్షం కురిసింది. సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. – కరీంనగర్ టౌన్, శంకరపట్నం, ఫొటోగ్రాఫర్ వెలుగు

## అమ్మవారికి బంగారు బోనం సమర్పించిన కవిత



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ సిటీలోని గల్లీగల్లీ అమ్మవారి సేవలో పులకిస్తోంది. జూన్ 26న గోల్కొండ బోనాలతో ప్రారంభమైన ఉత్సవాలు గడిచిన మూడు వారాలుగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నగరవ్యాప్తంగా బోనాలు నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి ఆలయానికి బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. తెల్లవారు జామున నుంచే భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తున్నారు.జులై 20న ఉదయం అలియబాద్ దర్బార్ మైసమ్మ దేవాలయానికి బంగారు బోనం సమర్పించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్?ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వైన్?షాపులు, కల్లు దుకాణాలను మూసి ఉంచాలని సీపీలు సీవీ ఆనంద్, అవినాష్?మహంతి, సుధీర్?బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

# ఫోన్ పే, గూగుల్ పే లను ఈ రేంజ్?లో వాడుతున్నారా.. జేబులో డబ్బులు పెట్టుకోవటం మానేశారేమో !




**హైదరాబాద్ పెన్ పవర్:**మీరు ఏదైనా కొంటున్నప్పుడు.. ఎవరికైనా డబ్బులు ఇవ్వాల్సినపుడు క్యాష్ లో ఇస్తున్నారా..? ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే లాంటి ప్లాట్ ఫామ్స్ ద్వారా చెల్లిస్తున్నారా..? ఆల్మోస్ట్ యూపీఐ పేమెంట్స్ లోనే కదా చెల్లిస్తోంది. మనమే కాదు.. ఇండియా వ్యాప్తంగా ఎక్కువ శాతం ప్రజలు జేబులో డబ్బులు పెట్టుకుని తిరగటం లేదు. ఎక్కడికి వెళ్లినా ఆన్ లైన్ పేమెంట్స్.. ముఖ్యంగా UPI పేమెంట్స్ చేస్తున్నారు. ఇండియాలో మారిన ఈ ట్రెండ్ కారణంగా.. ప్రపంచంలోనే డిజిటల్ పేమెంట్స్ చేస్తున్న దేశాల జాబితాలో ఇండియా ఫస్ట్ ప్లేస్ కు దూసుకుపోయింది.

ఇంటర్నేషనల్ మానెటరీ ఫండ్  లేటెస్ట్ గా విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ఇండియా టాప్ ప్లేస్ లో ఉన్నట్లు వెల్లడించింది. %Growing retail Degital payments: The value of interoperability% పేరున ప్రచురించిన రిపోర్ట్ ప్రకారం భారత్ డిజిటల్ చెల్లింపులలో అమెరికా, చైనా తదితర దేశాలను దాటి 1వ స్థానానికి చేరుకుంది.

ఇండియాలో డిజిటల్ పేమెంట్స్ సిస్టంను 2016 లో నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించింది. అప్పట్నుంచి భారత ప్రజల లావాదేవీల స్వరూపం మారిపోయింది. ఒకప్పుడు బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలంటే బ్యాంకుకు వెళ్లడం.. ఆ తర్వాత మిస్ డ్ కాల్ ఇవ్వటం.. ఆ తర్వాత ఆన్ లైన్.. మొబైల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఉండేది. అలా మారుతూ వచ్చింది. కానీ ఇప్పుడు మనకు ఎన్ని బ్యాంకు అకౌంట్లు ఉన్నా సరే ఒకే యాప్ లో రిజిస్టర్ చేసుకుని చెక్ చేసుకునే సదుపాయం కలిగింది. ఒకే యాప్ లో అన్ని బ్యాంకులతో ట్రాన్సాక్షన్స్ చేసుకునే ఫెసిలిటీ యూపీఐ విధానం ద్వారా వచ్చింది.

**నెలకు 18 వందల కోట్ల ట్రాన్సాక్షన్లు:**

క్యాష్ ఆధారంగా చేసే పేమెంట్స్ విధానాన్ని డిజిటల్ పేమెంట్స్ సిస్టం పూర్తిగా మార్చివేసింది. ఇప్పుడు వ్యక్తుల నుంచి చిరు వ్యాపారులు, బడా వ్యాపారుల వరకు ఎవరైనా యూపీఐ ద్వారానే లావాదేవీలు నడుస్తున్నాయి. ఛార్జీలు తక్కువగా ఉండటం, సేఫ్, క్విక్ గా ఉండటం కారణంగా అందరూ డిజిటల పేమెంట్స్ కు అలవాటు పడ్డారు. ప్రపంచంలోనే ఎక్కువ లావాదేవీలు ఇండియాలోనే జరుగుతున్నాయి. కేవలం జూన్ నెలలో 24 లక్షల కోట్ల రూపాయలు ట్రాన్సాక్షన్స్ జరిగాయంటే ఇండియాలో డిజిటల్ పేమెంట్స్ ఎంత సక్సెస్ అయ్యిందో చెప్పవచ్చు. ట్రాన్సాక్షన్ల పరంగా ఒక్క నెలలోనే 18  వందల కోట్ల లావాదేవీలు జరిగాయి. గత ఏడాది 13 వందల కోట్ల ట్రాన్సాక్షన్స్ తో పోల్చితే చాలా వేగంగా 32 శాతం ట్రాన్సాక్షన్లు పెరిగాయి.

ఇండియాలో మొత్తం 49 కోట్ల 10 లక్షల మంది యూపీఐ పేమెంట్స్ చేస్తున్నారు. 6 కోట్ల 50 లక్షల మంది చిన్న పెద్ద వ్యాపారులు యూపీఐ ప్లాట్ ఫామ్స్ కు కనెక్ట్ అయ్యి ఉన్నారు. ఇంత మంది బ్యాంకుకు వెళ్లకుండా.. బ్యాంకుతో పనిలేకుండా ట్రాన్సాక్షన్స్ జరుపుతున్నారు. ఇండియాలో జరుగుతున్న డిజిటల్ ట్రాన్సాక్షన్స్ లో 85 శాతం యూపీఐ ఆధారంగానే జరుగుతున్నాయి.

# డ్యాం పనులు మొదలు పెట్టిన చైనా.. బ్రహ్మపుత్ర నదిపై రూ.14 లక్షల కోట్లతో ప్రాజెక్టు .. ఇండియాకు తీవ్ర నష్టం !



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండియా, బంగ్లాదేశ్ కు కీలకమైన బ్రహ్మపుత్ర నదిపై భారీ ప్రాజెక్టు నిర్మిస్తామని ఇన్నాళ్లు భయపెడుతూ వస్తున్న చైనా అన్నంత పని చేసింది. ప్రపంచంలో అతి పెద్ద డ్యాం ను.. రూ.13 లక్షల 94 వేల కోట్లతో నిర్మిస్తోంది. డ్యాం పనులు మొదలు పెట్టినట్లు అధికారికంగా ప్రకటించింది. అరుణాచల్ ప్రదేశ్ కు సమీపంలో టిబెట్ లో ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టును నిర్మిస్తోంది చైనా. టిబెట్ లో యార్లుంగ్ త్సాంగ్పో అని పిలిచే నదిని ఇండియాలో బ్రహ్మపుత్రగా పిలుచుకుంటుంటాం. డ్యాం ప్రారంభ కార్యక్రమానికి చైనీస్ ప్రీమియర్ర లీ క్వియాంగ్ హాజరై ప్రారంభించినట్లు చైనీస్ మీడియా ప్రకటించింది. 2023 డిసెంబర్ లో న్యింగ్షి సిటీకి సమీపంలో నిర్మాణానికి అనుమతులు లభించగా.. ఇప్పుడు పనులను ప్రారంభించడం గమనార్హం.ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రో ప్రాజెక్టైన ఈ డ్యాంలో 5 వరుస పవర్ స్టేషన్స్ ఉంటాయి. ఇవి ఒకదానికి ఒకటి అనుసంధానం అయి ఉంటాయి. ఈ ప్రాజెక్టు ఒక్కసారి కంప్లీట్ అయితే.. ఏడాదికి  గంటకు 300 బిలియన్ కిలోవాట్ల ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్ జరుగుతుందని ప్రకటించింది. బ్రహ్మపుత్రనది అరుణాచల్ ప్రదేశ్ లో ఎంటీ ఇచ్చే ముందు యూటర్న్ తీసుకునే ముందు ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది చైనా.

**ఇండియాకు భూకంప ప్రమాదం:**

ఇండియా, బంగ్లాదేశ్ కు కీలకమైన నదిపై అంతపెద్ద బ్రిడ్జ్ కట్టడం వలన భవిష్యత్తులో ఇండియా, బంగాల్లో భారీ వరదలు వచ్చే చాన్స్ ఉందని ఇండియా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా చైనా నిర్మించే డ్యాం.. ఇండియా టెక్టానిక్ ప్లేట్లపై ఉందని.. ఈ డ్యాం కారణంగా టెక్టానిక్ ప్లేట్లు కదలటంతో భవిష్యత్తులో భూకంపం సంభవించే ప్రమాదం ఉందని భూకంప నిపుణులు చెబుతున్నారు.

అదేవిధంగా బ్రహ్మపుత్ర నదిపై భారత్, చైనా మధ్య చరిత్రాత్మక ఒప్పందం ఉంది. ఈ నదీజలాలపై 2002లో తొలిసారిగా 2 దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం ఈ నదికి సంబంధించిన ప్రతి విషయాన్ని భారత్?కు చైనా వెల్లడించాలి. చాలా ఏండ్లుగా కొనసాగిన ఈ ఒప్పందం 2023తో ముగిసింది. తర్వాత ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించలేదు. ఈ క్రమంలో చైనా సూపర్? డ్యామ్?ను నిర్మాణానికి పూనుకోవడం భారత్?ను టెన్షన్?పెడుతోంది. ఈ డ్యామ్? భారత్?పాలిట పెనుముప్పుగా మారనున్నది. ఒకవేళ చైనా పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేస్తే అరుణాచల్? ప్రదేశ్?ను వరదలు ముంచెత్తుతాయి. చైనా దీనిని వాటర్ బాంబ్?గా ఉపయోగించుకునే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హనీమూన్ కోసం వింత చేష్ట: పెళ్లిలో విందు వేలం వేసిన వధూవరులు.. గెస్టులకు షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎక్కడికైన పెళ్లికి వెళ్తే మొదట అతిథులను ఆహ్వానించడం, పెళ్లి తరువాత భోజనాలు పెట్టడం జరుగుతుంటుంది. అయితే వచ్చిన అతిథులకు ఎలాంటి మర్యాద తగ్గకుండా చూసుకుంటుంటారు. అందులో ఎ ఒక్క వంటకం కూడా తగ్గకుండా వడ్డిస్తుంటారు. ఎందుకంటే పెళ్ళికి వచ్చిన అతిథులను గౌరవించడం పద్ధతి కాబట్టి.

కానీ  ఓ కొత్త జంట పెళ్లి విందులో మొదటి ప్లేట్ భోజనాన్నీ వేలం వేయడం సోషల్ మీడియాలో చర్చగా మారింది. ఈ సంఘటన వేలాది నెటిజన్లను ఆగ్రహానికి గురిచేసింది. ఇంకా పెళ్లి మర్యాదలు, అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధానం గురించి కూడా చర్చకు దారితీసింది. ఎక్స్ అకౌంట్ లో షేర్ చేసిన వీడియో ప్రకారం పెళ్లి తర్వాత ఆకలితో ఉన్న అతిథులను కూర్చోబెట్టి వధూవరులు మొదటి భోజన ప్లేట్‌ను వేలం వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ ప్లేట్ కొన్న వారికి మాత్రమే ముందుగా భోజనం వడ్డిస్తామని, ఈ వేలం ద్వారా వచ్చిన డబ్బును అలాస్కాలో  హనీమూన్ కోసం ఉపయోగిస్తామని వధూవరులు తెలిపారు. అయితే ఒక అతిథి మొదటి ప్లేట్ భోజనం కోసం %వి%1,500 ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. అంటే భారతీయ కరెన్సీ లో సుమారు రూ.1.25 లక్షలు.  %అయితే, ఈ ఘటనపై నెటిజన్లు తీవ్ర విమర్శలు  కురిపించారు. చాలా మంది ఈ జంట చేసిన పనిని మర్యాద కాదని అంటూ  కామెంట్ చేసారు. ఒక నెటిజన్ కొంతమందికి పెళ్లి అంటే డబ్బు సంపాదించుకోవడానికి మాత్రమే అన్నట్లుగా ఉంది, ఇది బాధాకరం. ఆహారాన్ని అమ్మడం సిగ్గుచేటు అంటూ రిప్లయ్ ఇచ్చారు.  మరొకరు ఇది కరెక్ట్ కాదు. మీ పెళ్లికి రావడానికి అందరూ డబ్బు ఖర్చు చేసి, టైం కేటాయించుకొని వస్తే వారికి  ఫుడ్  పెట్టడానికి అదనంగా డబ్బు కట్టడం అనేది చాలా దారుణం అని అన్నారు. చాలా మంది మేమైతే పెళ్లి నుండి బయటకు వెళ్లి ఉండేవాళ్లమని అనగా, కొందరు ఇంటికి వెళ్లేటప్పుడు మెక్‌డొనాల్డ్స్ లో తినేవాళ్ళం అని అన్నారు.